ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 10.05.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు తెలంగాణ, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల్లో పర్యటిస్తారు. అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.
2. తమిళనాడులో **TVK** అధినేత జోసెఫ్ విజయ్ ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారు.
3. దేశంలో వరదలు, వేసవి వడగాడపులు ఎదుర్కొనేందుకు సన్నద్ధతను కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ఈరోజు ఒక ఉన్నత స్థాయి సమావేశంలో సమీక్షిస్తారు.
4. ఐపీఎల్ క్రికెట్ లో గుజరాత్ టైటాన్స్ రాజస్థాన్ రాయల్స్ ను 77 పరుగుల తేడాతో నిన్న రాత్రి ఓడించింది.

----------------------------

**PM-TELANGANA TOUR**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు తెలంగాణలో సుమారు 1,535 కోట్ల రూపాయల విలువైన కీలక రైల్వే, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను జాతికి అంకితం చేయనున్నారు. రైల్వే మార్గాల సామర్థ్యాన్ని పటిష్టం చేయడానికి రద్దీని తగ్గించడానికి 118 కిలోమీటర్ల కాజీపేట-విజయవాడ మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్ట్, కాజీపేట రైల్ అండర్ రైల్ బైపాస్ ప్రారంభోత్సవంతో సహా పలు కార్యక్రమాల్లో ప్రధానమంత్రి పాల్గొంటారు. సుమారు 1,535 కోట్ల రూపాయల విలువైన ఈ ప్రాజెక్టులలో కాజీపేట-విజయవాడ మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టుకు చెందిన 118 కిలోమీటర్ల పొడవైన వివిధ సెక్షన్లు ఉన్నాయి. ఈ ప్రాజెక్ట్ అత్యంత రద్దీగా ఉండే గ్రాండ్ ట్రంక్ కారిడార్‌లో లైన్ సామర్థ్యాన్ని పెంచుతుంది, దీనివల్ల రైళ్ల వేగవంతమైన రాకపోకల మధ్య రద్దీ తగ్గుతుంది. సమయపాలన మెరుగుపడుతుంది. ఈ ప్రాంతంలో సరుకు రవాణాకు ఊతం లభించనుంది.

హైదరాబాద్, బల్హార్షా, విజయవాడ వైపు ఏకకాలంలో రైళ్ల కదలికలను అనుమతించడం ద్వారా కాజీపేట జంక్షన్ వద్ద రద్దీని తగ్గిస్తుంది. తద్వారా నిర్వహణ సామర్థ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా రైళ్ల ఆలస్యాన్ని కూడా తగ్గిస్తుంది. అనంతరం సాయంత్రం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే బహిరంగ సభలో ప్రధానమంత్రి పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

**NSD**

**-------------------------**

**KARNATAKA-PM VISIT** ఒకరోజు పర్యటన నిమిత్తం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బెంగళూరు వెడతారు. 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' 45వ వార్షికోత్సవ వేడుకలకు, అ సంస్థ వ్యవస్థాపకులు గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ 70వ జన్మదిన వేడుకలకు ఆయన హాజరవుతారు. ఈ సందర్భంగా ఆశ్రమ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన 'ధ్యాన మందిరం' ధ్యాన శాలను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. HAL విమానాశ్రయానికి చేరుకున్న తర్వాత, పశ్చిమ బెంగాల్, అస్సాం ఎన్నికలలో బిజెపి సాధించిన విజయానికి గుర్తింపుగా కర్ణాటక రాష్ట్ర బిజెపి నాయకులు ప్రధానమంత్రిని సన్మానిస్తారు.

**NSD**

**-------------------------**

**PM GUJARAT VISIT**

**అనంతరం** ప్రధానమంత్రి నరేంద్రమోదీ రెండు రోజుల గుజరాత్ పర్యటన ప్రారంభిస్తారు. తన పర్యటనలో రెండో రోజైన రేపు, సోమనాథ్ ఆలయ పునరుద్ధరణ 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న 'సోమనాథ్ అమృత్ మహోత్సవం'లో మోదీ పాల్గొంటారని ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది. ఈ వేడుకల్లో భాగంగా, ప్రధానమంత్రి పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆయన 'విశేష మహా పూజ'లో పాల్గొన్న అనంతరం, ఆలయ పతాకావిష్కరణ, కుంభాభిషేక క్రతువులను నిర్వహిస్తారు. సోమనాథ్ గొప్ప వారసత్వాన్ని ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను చాటిచెప్పే విధంగా ఒక స్మారక స్టాంపును  నాణేన్ని విడుదల చేస్తారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి వడోదరను కూడా సందర్శిస్తారు. అక్కడ ఆయన 'సర్దార్‌ధామ్ హాస్టల్'ను ప్రారంభించి ప్రసంగిస్తారు. ఈ

ప్రాజెక్టులో వెయ్యి మందికి పైగా బాలురు, బాలికలకు వేర్వేరుగా వసతి సౌకర్యాలతో పాటు సెంట్రల్ డైనింగ్ హాల్, లైబ్రరీ, ఆడిటోరియం వంటి సదుపాయాలు ఉన్నాయి.

**NSD**

**------------------------**

**PM NDA GOVT SCHEMES**

ఎన్డీయే ప్రభుత్వం 11 ఏళ్ల క్రితం ప్రారంభించిన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన  అటల్ పెన్షన్ యోజన వంటి కీలక సామాజిక భద్రత పెన్షన్ పథకాల ప్రభావాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొనియాడారు. దేశ ప్రజలకు గౌరవం, భరోసా  ఆర్థిక భద్రతను అందించడంలో ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఈ కార్యక్రమాలే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో స్పందిస్తూ, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన  ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాలు అట్టడుగు స్థాయిలో ప్రజల జీవితాలపై సానుకూల ప్రభావం చూపాయని, దేశంలోని సామాజిక భద్రతా వ్యవస్థను బలోపేతం చేశాయని తెలిపారు. అటల్ పెన్షన్ యోజన ప్రయోజనాలను వివరిస్తూ, ఈ పథకం ఎంతో మంది ప్రజలు తమ వృద్ధాప్యంలో మరింత సురక్షితమైన జీవితాన్ని గడపడానికి తోడ్పడిందని, సామాజిక భద్రతను అందరికీ అందుబాటులోకి తీసుకురావడంలో ప్రభుత్వ నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తోందని మోదీ అన్నారు.

**NSD**

**------------------------**

**JAISHANKAR-NELSON ISLAND**

విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ నిన్న ట్రినిడాడ్  టొబాగోలోని నెల్సన్ ఐలాండ్‌ను ఆ దేశ ప్రధాన మంత్రి కమ్లా ప్రసాద్-బిస్సేసర్‌తో కలిసి సందర్శించారు. భారతదేశం నుండి ఒప్పంద కార్మికులుగా (గిర్మిటియాస్) వెళ్ళిన వారు ట్రినిడాడ్  టొబాగోలో మొదటిసారిగా అడుగుపెట్టిన ప్రదేశం ఈ నెల్సన్ ఐలాండ్. నెల్సన్ ఐలాండ్‌లో చేపట్టిన 'క్విక్ ఇంపాక్ట్ ప్రాజెక్ట్' ప్రారంభోత్సవంలో డాక్టర్ కమ్లా ప్రసాద్-బిస్సేసర్‌తో కలిసి డాక్టర్ జైశంకర్

పాల్గొన్నారు. భారత ప్రభుత్వ సహకారంతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్, భారతీయుల చారిత్రక ప్రయాణానికి సంబంధించిన ఉమ్మడి వారసత్వాన్ని సంరక్షించడంతో పాటు ప్రపంచానికి చాటిచెబుతుందని విదేశీ వ్యవహారాల మంత్రి ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు.

**S/B – JAISHANKAR**

**NSD**

**-------------------------**

**TN - SWEARING-IN**

తమిళనాడు ముఖ్యమంత్రిగా టీవీకే (TVK) అధినేత సి. జోసెఫ్ విజయ్ ఈ ఉదయం 10 గంటలకు చెన్నైలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. విజయ్‌తో పాటు తొమ్మిది మంది టీవీకే మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది. 234 మంది సభ్యులున్న అసెంబ్లీలో 120 మంది ఎమ్మెల్యేల మద్దతు పొందిన విజయ్‌ను ముఖ్యమంత్రిగా తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ నియమించారు. తలా ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్న వీసీకే (VCK) ఐయూఎంఎల్ (IUML) పార్టీల మద్దతు లేఖలను సమర్పించిన తర్వాత విజయ్‌ను ముఖ్యమంత్రిగా నియమించడం జరిగింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా విజయ్‌ను గవర్నర్ ఆహ్వానించారని రాజ్ భవన్ ఒక ప్రకటనలో తెలియచేసింది. మే 13వ తేదీలోపు అసెంబ్లీలో విశ్వాస తీర్మానాన్ని నిరూపించుకోవాలని గవర్నర్ ఆయనను ఆదేశించారు.

**NSD**

**-------------------------**

**CONG KERALA MEETING**

కేరళలో ప్రభుత్వ ఏర్పాటుపై చర్చించేందుకు కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం నిన్న న్యూఢిల్లీలో సమావేశమైంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో జరిగిన ఈ సమావేశానికి సీనియర్ నేత రాహుల్ గాంధీ, రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి దీపా దాస్ మున్షీ, పార్టీ కేడర్ ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) కె.సి. వేణుగోపాల్‌తో పాటు కేరళ సీనియర్ నాయకులు

రమేష్ చెన్నితల వి.డి. సతీశన్ హాజరయ్యారు.

**NSD**

**-------------------------**

**HM-REVIEW MEETING**

దేశంలో సంభవించే వరదలు వడగాల్పుల పరిస్థితులను ఎదుర్కోవడానికి ఉన్న సన్నద్ధతను సమీక్షించేందుకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో ఉన్నత స్థాయి సమావేశానికి అధ్యక్షత వహించనున్నారు. ఈ సమావేశంలో ప్రాణనష్టం జరగకుండా చూడటం ఆస్తి నష్టాన్ని కనిష్ట స్థాయికి తగ్గించడం కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థల సంసిద్ధతను, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను, వనరుల మోహరింపును వివిధ విభాగాల మధ్య సమన్వయాన్ని అమిత్ షా అంచనా వేస్తారు. కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల రక్షణ, నదుల నిర్వహణ కార్యక్రమాలు వాతావరణ అంచనాలో శాస్త్రీయ పురోగతితో సహా దేశవ్యాప్తంగా చేపడుతున్న దీర్ఘకాలిక వరద నివారణ చర్యల పురోగతిని కూడా మంత్రి సమీక్షిస్తారు.

**NSD**

**-------------------------**

**IMD-WEATHER**

ఈరోజు కేరళ, మాహే, లక్షద్వీప్, తమిళనాడు, పుదుచ్చేరి కారైకాల్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (IMD) అంచనా వేసింది. ఛత్తీస్‌గఢ్ గంగానది పరివాహక పశ్చిమ బెంగాల్ ప్రాంతాల్లో ఈరోజు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, రాబోయే 2-3 రోజుల్లో ఈశాన్య భారతదేశం, అండమాన్ నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, బీహార్, జార్ఖండ్, లక్షద్వీప్, ఒడిశా, హిమాలయ పరిసర పశ్చిమ బెంగాల్ సిక్కిం ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొంకణ్ గోవా ప్రాంతాల్లో పగటిపూట వేడి తేమతో కూడిన వాతావరణం ఉంటుందని తెలిపింది.

**NSD**

**-------------------------**

**REV. US - H1B WORKERS**

హెచ్-1బి (H1B) వీసా ప్రోగ్రామ్ కింద నియమించుకునే ఉద్యోగులకు చెల్లించే కనీస వేతనాలను, గతంలో నిర్ణయించిన పరిమితుల కంటే 30 శాతం మేర పెంచాలని అమెరికా ప్రతిపాదించింది. విదేశీయులు తక్కువ జీతాలకే పని చేస్తూ అమెరికా పౌరుల వేతన అవకాశాలను దెబ్బతీయకుండా నిరోధించేందుకే ఈ చర్య తీసుకున్నట్లు అక్కడి ప్రభుత్వం పేర్కొంది. ఈ కొత్త నిబంధన ద్వారా ఎంట్రీ-లెవల్ నుండి అత్యంత అనుభవజ్ఞుల వరకు ఉన్న నాలుగు కేటగిరీల కనీస వేతనాలను పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం ఉన్న వేతన స్థాయిలను 20 ఏళ్ల క్రితం నిర్ణయించారని, అవి అమెరికన్ కార్మికుల ప్రయోజనాలను కాపాడటంలో విఫలమవుతున్నాయని ప్రభుత్వం వాదించింది. ఈ కొత్త నిబంధన ప్రస్తుతం ప్రజల అభిప్రాయాల కోసం మే 26 వరకు అందుబాటులో ఉంది.

**NSD**

-------------------------

**MORN. IPL**

ఐపీఎల్ క్రికెట్‌లో నిన్న రాత్రి జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై గుజరాత్ టైటాన్స్ 77 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈరోజు జరగనున్న పోటీల్లో, మధ్యాహ్నం 3:30 గంటలకు చెన్నైలోని ఎం.ఏ. చిదంబరం స్టేడియంలో ఆతిథ్య చెన్నై సూపర్ కింగ్స్ జట్టు లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడనుంది. మరో మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు  ముంబై ఇండియన్స్ జట్లు రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియంలో తలపడనున్నాయి. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

-------------------------

**SHUKLA MP-I 10.05.2026**

**PM - VISIT**

Prime Minister Narendra Modi will visit Karnataka and Telangana today. At around 11 AM, the Prime Minister will participate in the 45th Anniversary Celebrations of The Art of Living in Bengaluru and also

inaugurate the newly constructed Dhyan Mandir at the Art of Living International Centre. Mr Modi will also address the gathering during the programme.

Thereafter, Prime Minister Narednra Modi will travel to Hyderabad and at around 3 PM, he will lay the foundation stone and inaugurate the multiple development projects worth around nine thousand 400 crore rupees in Hyderabad. Mr Modi will lay the foundation stone for the four-laning of National Highway-167 from Gudebellur to Mahabubnagar on the Hyderabad-Panaji Economic Corridor at a total project cost of over three thousand 175 crore rupees. The Prime Minister will inaugurate the PM MITRA Park at Warangal, also known as the Kakatiya Mega Textile Park, developed under the PM MITRA Scheme. In a major milestone for India's healthcare infrastructure, Mr Modi will also dedicate the nation's Sindhu Hospital, a state-of-the-art, cancer-focused multi-super speciality quaternary care not-for-profit institution in Hyderabad.

**CB/AKSHIT/0416**

**PARAS** **EP-I**

**09.05.2026**

**PM NDA GOVT SCHEMES**

Prime Minister Narendra Modi today highlighted the impact of key social security and pension schemes like PM Jeevan Jyoti Bima Yojana, PM Suraksha Bima Yojana and Atal Pension Yojana launched by the NDA Government 11 years ago. He stated that these initiatives reflect the Government's commitment to ensuring dignity, assurance and financial security for the people of the country. In a social media post, the Prime Minister noted that the PM Jeevan Jyoti Bima Yojana and PM Suraksha Bima Yojana have positively impacted lives at the grassroots level and strengthened the social security framework in the country.

Highlighting the benefits of the Atal Pension Yojana, Mr Modi said that the scheme has enabled several people to lead a more secure life in their old age and reflects the Government's commitment to making social security accessible and inclusive. The Prime Minister also expressed happiness over the growing participation and benefits received by women under the Atal Pension Yojana, underlining the contribution of Nari Shakti in the success of the scheme.

**<><>ANUPAM/BHANU/2032**

**SHUKLA MP-I**
**10.05.2026**
**JAISHANKAR-NELSON ISLAND**

External Affairs Minister Dr S Jaishankar visited Nelson Island in Trinidad and Tobago with Prime Minister Kamla Persad-Bissessar yesterday. Nelson Island is the place where the Indian indentured labourers Girmitiyas first arrived in Trinidad and Tobago. Dr Jaishankar joined Dr Kamla Persad-Bissessar for a Quick Impact Project on Nelson Island. In a social media post, the External Affairs Minister said, the project supported by Indian assistance, will preserve and showcase the shared heritage of an enduring journey.

**CB/ANUPAM/0400**

**SHUKLA MP-I**
**10.05.2026**

**TN - SWEARING-IN**

TVK chief C Joseph Vijay will be sworn-in as Chief Minister of Tamil Nadu in Chennai at 10 this morning. Nine TVK ministers are also expected to be sworn along with Mr. Vijay. Tamil Nadu Governor Rajendra Vishwanath Arlekar appointed Mr. Vijay as Chief Minister-designate after he secured the support of 120 MLAs in the 234-member House. Mr Vijay was appointed CM after he presented letters of support from the VCK and the IUML who have two MLAs each. According to a Lok Bhavan press release, Governor has invited Mr Vijay to form a new government in the state. The Governor has also directed Mr. Vijay to seek a vote of confidence in the Assembly on or before May 13, 2026.

**AGENCIES/CB/0438**

**SHUKLA MP-I**
**10-05-2026**
**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall today in parts of Kerala, Mahe, Lakshadweep, Tamil Nadu Puducherry and Karaikal. Places over Chhattisgarh and Gangetic West Bengal are expected to experience thundersquall today. According to the Met Department,

thunderstorms and lightning are likely in parts of north-east India, Andaman and Nicobar Islands, Andhra Pradesh, Bihar, Jharkhand, Lakshadweep, Odisha, Sub Himalayan West Bengal and Sikkim during the next 2-3 days. IMD also predicted heat wave conditions today over Gujarat and West Rajasthan. Konkan and Goa will experience hot and humid weather during the day. According to the weather agency, warm night conditions are likely to persist in places over West Rajasthan during the next 7 days.

**PRIYA/0615**

**SHUKLA** **MP-I**
**10.05.2026**
**HM-REVIEW MEETING**

Union Home Minister Amit Shah will chair a high-level meeting in New Delhi today to review the country's preparedness for dealing with possible floods and heatwave conditions. During the meeting, Mr Shah will assess the readiness of Central Government agencies, review early warning systems, resource deployment and inter-agency coordination, to ensure zero loss of life and minimal loss to property. The Minister will also review the progress of long-term flood mitigation measures being taken across the country, including protection of critical infrastructure projects, river management initiatives and scientific advancements in forecasting. Key focus areas include strengthening flood forecasting and early warning systems and enhancing preparedness for dealing with simultaneous disasters, particularly the challenges of floods and heatwaves. Community awareness, resilience-building programmes for preventing loss of life and property and ensuring adequate stock of essential relief materials and medical preparedness will be discussed in the meeting.

This meeting reflects the Government's commitment to proactive governance, citizen-centric disaster management, and building a disaster-resilient India.

**PRIYA/0621**

**SHUKLA** **MP-II**
**10.05.2026**

**REV. US - H1B WORKERS**

The US has proposed to increase the minimum wages paid to hire an employee under the H1B visa program by 30 per cent over the previously fixed limits, a move the administration claims will help prevent foreigners from undercutting salary of US nationals.

The new rule seeks to increase the minimum wages for four categories from the entry-level to the most-experienced, contending that the existing wage levels were fixed 20 years ago and fail to adequately protect US workers.

The new rule, which is now open to public comments till May 26, seeks to increase the prevailing wages for entry-level workers to 97,746 US Dollars, a hike of 33.39 per cent over the old rates. The prevailing wages differ from city to city.

According to the Department of Labour, the current methodology allows employers to hire foreigners at wage levels significantly below those paid to similarly employed US **nationals.**

The proposed changes will dramatically increase the prevailing wage levels used in the H1B, H1B1, E-3, and PERM labour certification programs.

The proposed rules have received mixed responses, ranging from overwhelming support to opposition, contending that smaller companies may no longer be able to hire freshers for entry-level jobs, given the higher prevailing wages.

The window for public comments closes on May 26 following which the Department of Labour will examine the responses and notify the final rule.

**PTI/0630**

**SHUKLA** **MP II** **10.05.26**

**MORN. IPL**

In IPL Cricket, Gujarat Titans defeated Rajasthan Royals by 77 runs at the Sawai Mansingh Stadium in Jaipur last night.

Earlier, Gujarat Titans have set a 230-run target for Rajasthan Royals. In reply, Rajasthan Royals could secure only 155 runs in 16.3 overs. Put into bat first, Gujarat Titans scored 229 for 4 wickets in 20 overs.

Today, Host Chennai Super Kings will face Lucknow Super Giants at MA Chidambaram Stadium. The match will start at 3.30 pm.

In another match, Royal Challengers Bengaluru and Mumbai Indians, at Shaheed Veer Narayan Singh International Stadium in Raipur. The match will start at 7.30 pm.

**VIKAS/NET/0632**

**SHUKLA MP-I 10.05.2026**

**CONG KERALA MEETING**

The top brass of the Congress party held a meeting in New Delhi yesterday to discuss government formation in Kerala. The meeting convened by Congress chief Mallikarjun Kharge at his residence was attended by senior party leader Rahul Gandhi, party general secretary in-charge of the state Deepa Dasmunshi, General Secretary (Organisation) K C Venugopal and senior Kerala leaders Ramesh Chennithala and V D Satheesan. The party said, Congress chief Mallikarjun Kharge and Rahul Gandhi will take the final decision on the new Kerala chief minister and the name will be announced very soon.

**CB/ANUPAM/0405**